

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

చంపాపేట, అక్టోబర్ 27: అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధిలోని పలు పార్టీలకు చెందిన నాయకులు బండారు సత్తిరెడ్డి, చిన్న మధు, రాఘవేందర్‌రెడ్డి, మహేందర్ యాదవ్, రమావత్ అశోక్ నాయక్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గజ్జల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, నాయకులు చేగోని విఠల్‌గౌడ్, చేగోని మల్లేశ్‌గౌడ్, టవర్ శ్రీను, పాశం శ్రీశైలం, చంధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్స్ కాలనీలో కమలా సుధీర్‌రెడ్డి ప్రచారం



లెక్చరర్స్‌కాలనీలో బీఆర్ఎస్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి కమలా సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 27: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్‌కాలనీలో శుక్రవారం డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి కమలా సుధీర్‌రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. పది సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కమలా సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఇంటింటా తిరుగుతూ నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఇరవై నాలుగు గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతు ఇస్తామని ప్రజలు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొసనం వెంకట్‌రెడ్డి, ధనలక్ష్మి, కృష్ణకుమారి, శ్యామల, నవ్య, సుజాత, రజిత, కవిత, సిందూజ, శ్రీదేవి, అర్చన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి

హయత్‌నగర్, అక్టోబర్ 27: సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా విభాగం జనరల్ సెక్రటరీ తోగూట లీల కోరారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి టి.లీల ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో దాదాపు రూ.3,317కోట్ల వ్యయంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. నిత్యం మన ఇంటి ముందు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కారు గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మహిళా నేతలు మాణిక్యాంభ, మంజుల, వాణి తదితరులు ఉన్నారు.



హైకోర్టు కాలనీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రటరీ టి.లీల, తదితరులు

చుట్టపు చూపు, గెస్ట్ అప్పియరెన్స్ నాయకులను తరిమికొట్టండి

# రేవంత్‌రెడ్డి.. ఏనాడైనా ఎల్బీనగర్‌ను పట్టించుకున్నాడా!

- ప్రతిపక్షాల కళ్లబొల్లి మాటలు నమ్మొద్దు
- నిత్యం ప్రజల్లో ఉండి సేవలు అందిస్తున్న నాయకులను ఆదరించండి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎల్బీనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి. చిత్రంలో మాజీ కార్పొరేటర్లు జీవీ సాగర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు తదితరులు

ఎల్బీనగర్, అక్టోబర్ 27: రేవంత్‌రెడ్డి.. ఏనాడైనా ఎల్బీనగర్‌ను పట్టికున్నాడా! అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించాడు. ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రశ్నించే గొంతు మూగబోయిందని, ప్రశ్నించే గొంతునే ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఐదేండ్లలో ఏ ఒక్క అభివృద్ధికి ఎంపీ నిధులు ఇవ్వకుండా కేవలం రాజకీయాల కోసమే రేవంత్‌రెడ్డి మాట్లాడారని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో ప్రశ్నించే గొంతు పేరుతో ఎన్నికైన రేవంత్‌రెడ్డి ప్రజలను పట్టించుకోలేని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన నాయకుడు ఓ పార్టీ అధ్యక్షుడైతే ఎంత ఘోరంగా ఉంటుందో ప్రస్తుతం స్పష్టం అవుతోందన్నారు. తప్పు చేసిన వారికి పార్టీ పగ్గాలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఎంపీ రేవంత్‌రెడ్డి ఎక్కడా ఏ ఆపదలోనూ కనిపించలేదని, కరోనా సమయంలో, వరదల సమయంలో కనీసం ప్రజలను పరామర్శించలేదని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల కళ్లబొల్లి మాటలను నమ్మొద్దని కోరారు. కర్ణాటక రైతులు కొడంగల్‌లో తమ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదంటూ ప్రచారం చేస్తున్నారంటేనే కాంగ్రెస్ హామీల అమలు తీరు స్పష్టం అవుతోందన్నారు. కరోనా మొదటి దశలో ఇబ్బందుల్లో ప్రజలు ఉన్నప్పుడు, రెండో దశలో మరింత తీవ్రంగా ఉండి ప్రజల ప్రాణాలు కోల్పోతున్నప్పుడు కూడా ఎంపీ పట్టించుకోలేదని, వరదల సమయంలోనూ కానరాలేదని ఆరోపించారు. కరోనా కష్టాల్లో తొలుత శానిటైజర్లను లింగోజిగూడలో తయారు చేయించి పంపిణీ చేశామని, మార్కెట్లను షిఫ్ట్ చేయించారని, అన్ని రకాలుగా అందుబాటులో ఉండి సేవలు అందించామన్నారు. అంబులెన్స్ చార్జిలు తగ్గించామని, ఆస్పత్రుల్లో బెడ్‌లు ఇప్పించడంతో పాటు శ్మశాన వాటికల చార్జిలను తగ్గింపజేసి ప్రజలకు మేలు చేశామన్నారు. ప్రజాప్రతినిధిగా రేవంత్‌రెడ్డి ఏ ఆపద సమయంలోనూ పట్టించుకోలేదని, ప్రతి ఆపద సమయంలోనూ బీఆర్ఎస్ శ్రేణులే ముందంజలో ఉండి ప్రజలకు అండగా నిలిచారన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ ప్రచారం.. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలి

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ.. రెట్టించిన ఉత్సాహంతో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం చేస్తోందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. గత ఐదేండ్లకు ప్రస్తుతానికి ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో సమూల మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 1080 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రోజుల్లో హస్తినాపురం, చంపాపేట, నాగోలు ఆనంద్‌నగర్‌లో నూతన ఫ్లై ఓవర్లు రానున్నాయన్నారు. గడ్డిఅన్నారంలో టిమ్స్ ఆస్పత్రి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇవి కాక మరో 2 యూపీహెసీలు అందుబాటులోకి రానున్నాయని.. మూసీ ప్రక్షాళన మొదలయ్యిందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.3,718కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వరదల సమయంలో ముంపునకు గురైన ప్రాంతాల్లో చేపట్టిన నాలా అభివృద్ధి పనులతో వరద ముంపు నుంచి కాలనీల ప్రజలు గట్టెక్కాయన్నారు. నియోజకవర్గానికి విశ్వనగర హంగులు సమకూరాయన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు జీవీ సాగర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### చుట్టపు చూపు, గెస్ట్ అప్పియరెన్స్ నాయకులను తరిమికొట్టండి

ఎల్బీనగర్ నియోజకవర్గానికి చుట్టపు చూపుగా, గెస్ట్ అప్పియరెన్స్ కోసం వస్తున్న నాయకులను తరిమికొట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు విజ్ఞులు, విద్యావంతులు, చైతన్యవంతులని గెస్ట్ ఆర్టిస్టులకు ఎల్బీనగర్‌లో తావు లేదన్నారు. ప్రజలు లోతుగా అధ్యయనం చేసి అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ ప్రాంతం కాని వారు పోటీ చేసి గెల్చినా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉండదన్నారు. గెస్ట్ నాయకులు ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత తమ ప్రాంతాలకు పోయి ఈ ప్రాంతాన్ని పట్టించుకోరన్నారు. ఎల్బీనగర్ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు ఎన్నికల కోసమే వస్తున్నారని విమర్శించారు. మరో నాయకుడు ఒక ప్రాంతంలో ఎన్నికై ఆ ప్రాంతంలో అభివృద్ధి చేసి ఆ ప్రాంతాన్నే సుస్థిరం చేసుకోకుండా మరో ప్రాంతానికి రావడం శోచనీయమన్నారు. ఎల్బీనగర్ ప్రాంతంపై కొందరు దొంగ ప్రేమ నటిస్తున్నారని, గతంలో ఎమ్మెల్యేగా ఆర్.కృష్ణయ్య, ఎంపీగా రేవంత్‌రెడ్డి గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి సమయం ఇవ్వకుండా పట్టించుకోలేదన్నారు. ఎల్బీనగర్ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉండి 365 రోజులు ప్రజల్లో ఉండి సేవలు అందిస్తున్న నాయకులనే ప్రజలు ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను కూడా ప్రకటించకపోవడం దివాళాకోరుతనమన్నారు.

### పత్తాలేని బీజేపీ..

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పత్తా లేకుండా పోయిందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధిపై, నియోజకవర్గానికి చేయాల్సిన పనులపై దృష్టి పెట్టకుండా కేవలం వ్యక్తిగత నిందారోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలు సంపూర్ణంగా విఫలమయ్యాయన్నారు. కళ్లబొల్లి మాటలు, అసత్య ఆరోపణలు చేసే పార్టీలను ప్రజలు దూరం పెట్టాలన్నారు.

## నేడు ఎస్కేగార్డెన్‌లో మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

మన్సూరాబాద్, అక్టోబర్ 27: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం మన్సూరాబాద్‌లోని ఎస్కేగార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు మలిదశ ఉద్యమకారులు కాచం సత్యనారాయణ, కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. మన్సూరాబాద్‌లోని ఎస్కేగార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమ్మేళనం ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మలిదశ ఉద్యమకారులు, ప్రజా సంఘాలు, కులసంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ఐక్యతను చాటాలని కోరారు. మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, ఉద్యమకారులు తెలంగాణ వెంకన్న, బీరెల్లి వెంకట్‌రెడ్డి, యుగంధర్‌శర్మ, ఉదయ్‌గౌడ్, సతీశ్‌యాదవ్, సుర్వి రాజుగౌడ్, శ్రవణ్‌కుమార్, ఏలుకొండ రాంకోటి, శ్యాంసుందర్, వేద, భవాని, సైదులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్‌లోని ఎస్కేగార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఉద్యమకారులు కాచం సత్యనారాయణ, కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, తదితరులు



ఎన్నికల ప్రచార ప్రారంభం సందర్భంగా నాగోల్, జైపురికాలనీ సమీపంలోని హనుమాన్ దేవాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆయన సతీమణి కమలా సుధీర్‌రెడ్డి.
– మన్సూరాబాద్, అక్టోబర్ 27